TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 51 బుధవారం, మార్చి 18, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలిచ్చాం

- మాటకు కట్టుబడి కేటీఆర్ రాజీనామా చేయాలి
- అసెంబ్లీలో మాటల యుద్ధం - మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని కేటీఆర్ సవాల్ - రూ.57వేల కోట్ల రుణాలిచ్చామన్న సీతక్క
- ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ రాజీనామాకు డిమాండ్



**హైదరాబాద్ :** స్వయం సహాయక సంఘాలకు రూ.57 వేల కోట్ల రుణాలిస్తే రాజీనామా చేస్తానన్న కేటీఆర్.. ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. కేటీఆర్ అసెంబ్లీలో చెప్పిన తన మాటకు కట్టుబడి ఉండాలని సీతక్క గుర్తు చేశారు. బ్యాంకుల ద్వారా ఈ రెండు సంవత్సరాలల్లో మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, మహిళా సంఘాల రుణాలపై వడ్డీ భారాన్ని కూడా భరిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల రుణాలపై ఇప్పటివరకు రూ.1,390 కోట్ల వడ్డీ చెల్లించామన్న మంత్రి బీఆర్ఎస్ హయాంలో వడ్డీలు ఎగ్గొట్టారని, అభయహస్తం నిధులు కాజేశారుని ఆరోపించారు. ఆధారాలు బయటపెట్టానని, లెక్కలు సరిచూసుకో అంటూ కేటీఆర్ ఉద్దేశించి, అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

కేటీఆర్‌కు భట్టి, సీతక్క కౌంటర్ : ఇవాళ సభలో మహిళలకు వడ్డీలేని రుణాలపై మాటకు మాట చోటుచేసుకుంది. వడ్డీ లేని రుణాలపై గవర్నర్ ప్రసంగంలో స్పష్టత లేదని కేటీఆర్ ఆరోపించారు. మహిళలకు 57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామని భట్టి విక్రమార్క తెలిపారు. దీనిపై స్పందించిన కేటీఆర్ రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని భట్టి విక్రమార్క, సీతక్క సమాధానం ఇచ్చారు. ఆడబిడ్డల డబ్బులు గుంజుకున్నారు : మహిళా సంక్షేమం గురించి కేటీఆర్ సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంది. పదేళ్ల పాలనలో మహిళల కోసం బీఆర్ఎస్? ఏం చేసింది. రూ. 3 వేల కోట్ల వడ్డీలను మహిళలపై భారం మోపింది. ఆడబిడ్డలు రూపాయి రూపాయి పోగేసి ఆదా చేసుకున్న అభయహస్తం నిధులను గత ప్రభుత్వం కాజేసింది

## అన్నీ అబద్ధపు ప్రచారాలే
# కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్




**హైదరాబాద్, మార్చి 17:** మహిళలంటే మాజీ మంత్రి కేటీఆర్‌కు చిన్నచూపని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులైనా, బయట మహిళలనైనా ఎదగనీయాలంటూ కేటీఆర్‌కు మంత్రి చురకలంటించారు. ఫ్రీ బస్‌పై కేటీఆర్ సెటైర్లు, తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు, ఎగతాళి మాటలు బంద్ చేయాలన్నారు. పదేళ్ళు మంత్రిగా మహిళల కోసం కేటీఆర్ ఏం చేశారని సీతక్క ప్రశ్నించారు. శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తున్నామని మంత్రి వివరించారు. మహిళలకు చెందిన అభయ హస్తం డబ్బులను కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలపై రూ.3000 కోట్ల భారం పెట్టిపోయిందన్నార. కేటీఆర్ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు. అందులో బీఆర్ఎస్‌ను మించిన వారు లేరు: శ్రీధర్ బాబుమహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవంూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్క డ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు

# తెలంగాణ అసెంబ్లీ
## భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. దీనిపై మంత్రి సీతక్క స్పందిస్తూ.. మహిళా సంఘాలు ఐదు లక్షల కంటే ఎక్కువ తీసుకోకుండా బారికేడ్లు పెట్టారని.. ఇప్పుడు ఆ బారికేడ్లను తొలగిస్తున్నామని చెప్పారు. ఎవరి హయాంలో మహిళా సంఘాలు బాగా నడుస్తున్నాయో వెళ్లి మహిళలను అడగాలని మంత్రి సవాల్ చేశారు. అభయ హస్తం డబ్బులను కూడా గత ప్రభుత్వం వాడుకుందని సీతక్క ఆరోపించారు. ఆ ఆలోచన మంచిది కాదు: డిప్యూటీ సీఎంకేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదు' అని భట్టి విక్రమార్క అన్నారు. సోనియాను బలిదేవత అనలేదు: కేటీఆర్రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. వెంటనే శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

### ఐడీఎఫ్ దాడుల్లో ఇరాన్ ఉన్నతాధికారి అలీ లారిజానీ, బసిజ్ కమాండర్ హతం



**ఇరాన్** పశ్చిమాసియాలో దాడులు, ప్రతిదాడులతో యుద్ధం మరింత తీవ్రమైంది. రాజధాని టెహ్రాన్ సహా ఇరాన్ లోని పలు సైనిక లక్ష్యా లపై ఇజ్రాయెల్, అమెరికా క్షిపణులతో విరు చుకుపడుతున్నాయి. లెబనాన్‌లోని హెజ్ బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడు లు సహా భూతల దాడులు చేపట్టింది. అటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, ఇంధన మౌలిక సదుపాయాలు సహా ఇజ్రా యెల్‌పై ఇరాన్ ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఇరాక్ రాజధాని అమెరికా రాయబార కార్యాలయం, బాగ్దాద్‌లోని హోటల్, దక్షిణ ఇరాక్ చమురు క్షేత్రం లక్ష్యంగా ఇరాన్ డ్రోన్, రాకెట్ల దాడి చేసింది. రెండు డ్రోన్లు ఎంబసీ ప్రాంగణంలో పడి మంటలు చెలరేగాయి.

## బీఆర్ఎస్ అందుకే రాజ్యసభ అభ్యర్థిని పెట్టలేదు



**హైదరాబాద్:** ప్రస్తుత రాజకీయ పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు చిట్‌చాట్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నందున దాన్ని బలహీనపరచడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. జీవన్ రెడ్డి విషయంపై స్పందిస్తూ.. ఆయన ఎలాంటి పదవులు కోరుకోలేదని, స్థానిక సమస్యలే ఉన్నాయని తెలిపారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బాధ్యతగా శాసనసభకు హాజరవ్వాలి..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనుభవజ్ఞుడని, బాధ్యతగా శాసన సభకు హాజరవ్వాలని శ్రీధర్ బాబు సూచించారు. నామినేటెడ్ పదవుల విషయంలో హైకమాండ్ కసరత్తు చేస్తోందని, పోర్ట్‌ఫోలియో కేటాయింపులు ముఖ్యమంత్రి నిర్ణయిస్తారని చెప్పారు. భవిష్యత్తులో సీఎం ఎవరనే అంశాన్ని ఏఐసీసీ నిర్ణయిస్తుందని వెల్లడిం చారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.15 వేల కోట్ల బకాయిలను గత ప్రభుత్వం వదిలేసిందని ఆరోపించారు. అయితే.. వాటిని ప్రస్తుత ప్రభుత్వం చేసిన బకాయిలుగా చూపుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అసెంబ్లీ ఫ్లోర్ కమిటీలు త్వరలోనే భర్తీ అవుతాయని తెలిపారు. నమ్మకం లేకనే అభ్యర్థిని పెట్టలేదు..అనిరుధ్ రెడ్డి ప్రతిపాదించిన ఇప్పపువ్వు సారా అంశంపై స్పందిస్తూ.. అది మంచి ఆలోచనగా అభివర్ణించారు శ్రీధర్ బాబు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పనిచేస్తూ సిక్సర్లు కొడుతుంటే, బీఆర్ఎస్ సోషల్ మీడియాలో మాత్రమే ప్రచారం చేసుకుం టోందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ అసెంబ్లీ బయటే ఉండాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎవరూ ఏ వర్గాన్ని అవమానించేలా మాట్లాడకూడదని సూచిస్తూ.. ఇప్పటికే మం దుల సామేలు వివరణ ఇచ్చారని, అవసరమైతే మళ్లీ వివరణ ఇస్తారని చెప్పారు. బీఆర్ఎస్ తమ ఎమ్మెల్యేలపై నమ్మకం లేకనే అభ్యర్థిని నియమించలేదని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు


## 291 మంది అభ్యర్థులతో టీఎంసీ జాబితా

- భవానీపూర్ బరిలో మమత
- సువేందుతో మళ్లీ ఢీ
- మూడు సీట్లను తమ మిత్రపక్షం భారతీయ గోర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చా (బీజీపీఎం)కు కేటాయింపు





**బంగాల్ :** బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం 291 మంది అభ్యర్థుల పేర్లతో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసీ) పార్టీ జాబితాను విడుదల చేసింది. మంగళవారం మీడియా సమావేశం వేదికగా ఈ జాబితాను టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. మిగతా మూడు సీట్లను తమ మిత్రపక్షం భారతీయ గోర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చా (బీజీపీఎం)కు ఇచ్చామని ఆమె తెలిపారు. డార్జిలింగ్, కుర్సేఓంగ్, కాలిమ్ పోంగ్ స్థానాల్లో బీజీపీఎం పోటీ చేస్తుందని వెల్లడించారు. టీఎంసీ జాబితా ప్రకారం, భవానీపూర్ అసెంబ్లీ స్థానం నుంచి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. అక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి బరిలోకి దిగారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ స్థానంలో దీదీని సువేందు ఓడించారు. దీంతో ఈసారి నందిగ్రామ్‌తో పాటు భవానీపూర్ సీటును ఆయనకే బీజేపీ పెద్దలు కేటాయించారు.

### మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో
## ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్, మార్చి 17:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకు ది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ..

# ఏపీలో గ్యాస్ కష్టాలకు చెక్
## రంగంలోకి దిగిన సీఎం చంద్రబాబు



**అమరావతి, మార్చి 17:** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ పరిస్థితుల వల్ల దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలకు గ్యాస్ కొరత రాకుండా చూడాలని, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా హాస్పిటళ్లు, హాస్టళ్లు మరియు దేవాలయాలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని, మరో 15 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని సీఎం తెలిపారు. కాబట్టి ప్రజలు ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలు జరగకుండా ఈకేవైసీ (వ- మరియు ఓటీపీ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తక్కువ ధరలో మరియు సులభంగా గ్యాస్ అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని కేజీ బేసిన్ లో లభించే సహజ వాయువును పైపుల ద్వారా నేరుగా ఇళ్లకు సరఫరా చేసే () విధానాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను రాష్ట్రమంతటా విస్తరించడం ద్వారా సిలిండర్లపై ఆధారపడటం తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎన్జీ వాడకాన్ని కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని, దీనివల్ల రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని అధికారులకు సూచించారు.

# రంజాన్ ప్రార్థనలకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి: నిర్మలా జగ్గారెడ్డి.






**సంగారెడ్డి, మార్చి 17,మన మహతి న్యూస్ :**
రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్థనలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని హాస్టల్ గడ్డ సమీపంలోని ఈద్గా మైదానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. రంజాన్ రోజున వేలాదిమంది ముస్లిం సోదరులు నమాజ్‌లో పాల్గొనేందున, తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈద్గా వద్దకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఈద్గా అభివృద్ధి కోసం రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వం తరఫున అన్ని వసతులను కల్పించి, ప్రజలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఈద్గా కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసు ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు.

**- జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్.**






**సంగారెడ్డి, మార్చ్ 17,మన మహతి న్యూస్ :**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ. ముస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో, నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే పండ్లు, ఫలహారం భోజనమే ఇఫ్తార్.. అని తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ రోజు తేది: 17.03.2026 నాడు జిల్లా పోలీసు మోటర్ వెహికల్ సెక్షన్ నందు జిల్లా పోలీసులకు 'దావత్-ఇ-ఇఫ్తార్'ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని, ఉపవాస దీక్ష ను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి వెంబడి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, క్రాంతి కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం - - సంఘ బలోపేతానికి పిలుపు




**మన మహతి న్యూస్ పాల్వంచ** సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సేవాలాల్ ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్ నివాసంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయిలో సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని, రాష్ట్ర కమిటీ ఇచ్చే ప్రతి పిలుపును సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా, రానున్న రోజుల్లో కొత్తగూడెం జిల్లాలో భారీ స్థాయిలో జిల్లా సదస్సు నిర్వహించాలని జిల్లా కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గుగులోత్ చందర్ నాయక్, ధర్మజాగరణ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ మహారాజ్, సేవాలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణా నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రుక్మిణి బాయి, ప్రధాన కార్యదర్శి మంజుల బాయి, సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి యోగి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి వారికి పరిష్కారం అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మన మహతి న్యూస్ మార్చి 17 ప్రతినిధి :-**
జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి వారికి పరిష్కారం అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకొని జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి ప్రత్యేక చొరవతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో మీ సమస్యలను చర్చించి నియమ నిబంధనల అనుగుణంగా పరిష్కరిస్తామని తెలిపారు. మీరు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తను తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆశావర్కర్లు సంతోషం వ్యక్తం చేసి తమ సమస్యల, డిమాండ్ లను తెలియజేస్తూ దరఖాస్తును అదనపు కలెక్టర్ కు అందజేసారు....

# జాతీయ ట్రైబల్ కమిటీ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఉపాధ్యాయ నాయకులు



**మన మహతి న్యూస్ మహబూబాబాద్**
జాతీయ ట్రైబల్ కమిటీ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ గారి తండ్రి లచ్చ నాయక్ గారు అనారోగ్యంతో మహబూబాద్ జిల్లా గూడూరు మండలం తారియా తండాలో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథీరామ్ నాయక్, టీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దరావత్ సురేష్ నాయక్, కిసాన్ మార్చ జిల్లా అధ్యక్షుడు భూక్యా వెంకట్ నాయక్, బీజేపీ టేకులపల్లి మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్. మండల కేంద్రంలో పగిలిన పైపులైన్. పట్టించుకోని అధికారులు



**మన మహతి. న్యూస్ ప్రతినిధి** నారాయణపేట జిల్లా. మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇరిగేషన్ పంప్ హౌస్, నర్సరీ పక్కన కొన్ని రోజులుగా బిసి కాలానికి వెళ్లే మిషన్ భగీరథ పైపైన్ పగిలి తాగునీరు వృథాగా పారుతోంది. మళ్లీ అదే నీరు తిరిగి పైప్లోకి వెళ్లి కాలుషితం అవుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు గానీ, మిషన్ భగీరథ అధికారులు గానీ త్వరగా స్పందించి మరమ్మతులు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మంతన్ గోడ్ గ్రామంలో.రైతు వేదికలో రైతులకు కిట్ల పంపిణీ



**మన మహతి న్యూస్ ప్రతినిధి** నారాయణపేట జిల్లా మక్తల్. మంతన్ గోడ్.గ్రామం ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సహించేందుకు ఎన్ఎంఎఫ్, పథకం కింద మంగళవారం మంథన్ గోడ్ రైతు వేదికలో కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంథన్ గోల్డ్ క్లస్టర్ పరిధిలో రైతులకు ఏవో, ఏఈఓ ఆధ్వర్యంలో ఈ కిట్లు అందజేశారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు, రైతు ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేయాలని అధికారులు సూచించారు. ఈ కార్య క్రమంలో క్లస్టర్ రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు కొండయ్య, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మంగళవారం మక్తల్ తహశీల్దార్కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పూర్తి అయిన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వికలాంగుల పెన్షన్ హామీలను నెరవేర్చకుండాప్రజలమోసంచేసిందన్నారు. కార్యక్రమంలోబీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో రంజాన్/ఈద్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు విజ్ఞప్తి.

**- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి, రంజాన్/ఈద్ పండుగ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.**

**- సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఈద్గాలు, మసీదుల్లో భారీ సంఖ్యలో ప్రజలు ప్రార్థనలకు హాజరవుతారని ఆయన తెలిపారు.**



**సంగారెడ్డి, మార్చ్ 17,మన మహతి న్యూస్** :పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పరిపాలన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈద్గాలు, మసీదుల పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం, రహదారులను సమతలీకరించడం, గుంతలు లేకుండా చూడడం, వీధి దీపాలను సరిచేయడం, తాగునీటి సదుపాయాలు కల్పించడం వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా ఈ అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గారిని ఎమ్మెల్యే గారు కోరారు.

## నేడు మాగనూర్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం. మహిళ.సోదరులకు.బట్టల పంపిణీ.

- మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్.



**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం.తెలంగాణ రాష్ట్ర మంత్రులు.డాక్టర్" వాకిటి. శ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం. మాగనూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో రంజాన్ పండుగ బట్టల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మండలంలోని నిరుపేదలైనటువంటి ముస్లిం మహిళలు, సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా తోపా బట్టల పంపిణీ కార్యక్రమం మాగనూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పత్రిక మిత్రులు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయనైనది ఇట్టి కార్యక్రమానికి రావలసిందిగా మిమ్మల్ని అందరిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నాం.ఆనంద్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

## ఆశ్రమ, ఏకలవ్య పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్



**మన మహతి న్యూస్ దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని పలు గిరిజన విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ పరిశీలించారు. అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో స్టాఫ్ క్వార్టర్స్ మరియు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని తనిఖీ చేశారు. అలాగే గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో డార్మిటరీలు, క్వార్టర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ముల్కల పల్లి మండలములో బ్రిడ్జి నిర్మాణ పనులు మరియు అన్నపురెడ్డిపల్లి గురుకుల పాఠశాలలో దొరమిట్టరీ మరియు కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మంజూరు అయిన పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏఈ సుబ్బరాజుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ సూచించారు.

## కొంతకాలము నుండి దొడ్డిదారిలో తిరువూరు పశువుల సంత - ముసుకు వేలంపాటతో దోపిడి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.18**



గత కొంత కాలం నుండి తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న పశువుల సంతను తిరువూరులో నగర పంచాయతీలో ఉన్న కొంతమంది నాయకుల అండదండలతో తెలంగాణ రాష్ట్రం వారికి సంత సొమ్ము దోశపడుతున్న వైనం. నగర పంచాయతీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ అధికార పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లు దొడ్డిదారుల్లో వేలంపాట ముసుగులో పబ్లిక్కు తెలియకుండానే వేలంపాట పెట్టకుండానే రహస్యంగా వేలంపాటలు పెడుతూ పాడిన వారే వేలంపాటలు పాడుతూ అక్రమ మార్గంలో పశువుల సంతను వశం చేసుకొని ఆ సంత పై వస్తున్న సంపదను రాష్ట్రం కానీ రాష్ట్రం వారితో చేతులు కలుపుతూ తిరువూరు సంపాదనను కొల్లగొడుతూ ఉన్నారు ఇప్పుడు రెండు వర్గాలకి తేడా రావటంతో అధికార పార్టీకి చెందిన చైర్ పర్సన్ ను ఈ విషయంపై నిలదీసిన కౌన్సిలర్లు ఈ పశువుల సంత విషయంపై రాబోవు కాలంలో తిరువూరు నియోజవర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు తెలిసేలా పబ్లిక్ గా వేలంపాట పెట్టాలని గతంలో పాడిన వారికి పాటను రద్దుచేసి కొత్తవారికి అవకాశం కల్పించాలని ప్రతిపక్ష,సామాజిక వేత మెహర్ బాబా ఆరోపించారు.

## తిరువూరు నగర పంచాయతీ లో చైర్పర్సన్- కౌన్సిలర్ ల - ఆఖరి సాధారణ సమావేశం



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.18** తిరువూరు నగర పంచాయతీ లో చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల అధ్యక్షతన ముగిసిన ఆఖరి సాధారణ సమావేశం.ఎజెండా లో పొందుపరిచిన 26. అంశాలు పై సమావేశం లో చర్చించిన కౌన్సిల్ సభ్యులు.ముందస్తు సమాచారం లేకుండా పశువుల సంత వేలం పాట నిర్వహణ పై అభ్యంతరం తెలిపిన అధికార సభ్యులు. 3.సంవత్సరాల కాలపరిమితి తొ కూడిన సంత వేలం పాట లో నగర పంచాయతీ కి ఆదాయం రాకుండా వేలం నిర్వహణ పై అధికారుల చర్యలు పై అభ్యంతరం తెలుపుతూ చైర్పర్సన్ కి డీసెంట్ నోటీసు ఇచ్చిన తెదేపా కౌన్సిల్ సభ్యులు.

## జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు...







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మన మహతి న్యూస్ మార్చ్ 17 ప్రతినిధి :-** కర్మాగారాలలో, పరిశ్రమలలో అకస్మాత్తుగా జరిగే కెమికల్ బ్లాస్ట్,లీకేజీ, ఏవైన ప్రదేశాలలో బాంబ్ బ్లాస్ట్ లు వంటి ప్రమాదాలు జరిగినపుడు ఆ ప్రాంతాలలో గాయపడిన వారిని కాపాడి, సహజ పరిస్థితి నెలకొల్పేలా జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. కెమికల్ బ్లాస్ట్ అయినప్పుడు విడుదలయ్యే వాయు కాలుష్య సాంద్రతను బట్టి అత్యవసరమైన, అవసరమైన మేరకు పరిస్థితులకు అనుగుణంగా సహజమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి తీసుకునే చర్యలను గురించి మాక్ డ్రిల్ లో ప్రత్యక్షంగా చూపిస్తూ ఎన్డిఆర్ఎఫ్ గౌతం కుమార్ వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఏవిధంగా అత్యవసర చికిత్స అందించడానికి ఏర్పాట్ల గురించి వివరంగా తెలియజేసారు. ప్రమాదాలు జరిగినప్పుడు చేసే ఫీల్డ్ ఆపరేషన్లలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం (కోఆర్డినేషన్ ) చాలా ముఖ్యమన్నారు. ప్రమాదాలు జరిగిన చోట సిబ్బంది ఎక్కువ సమయం విధులు నిర్వహించవలసి ఉంటుంది, వారి ఆరోగ్యభద్రత రీత్యా ప్రత్యేక కిట్స్, మాస్కు, డ్రెస్, గ్లౌజులు ధరించి, అవసరమైన మేరకు బాధితులకు అందించి వారిని కాపాడడమే కాకుండా తమను తాము కాపాడుకునే విధానాన్ని ప్రత్యక్షంగా చూపిస్తూ వివంచారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్య ల పై ఎన్డిఆర్ ఎఫ్ బృందం అవగాహన కలిగించారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ యొక్క దశలవారీ వివరాలను, ఉపయోగించిన క్లోరిన్ అనే రసాయనం గురించి సవివరంగా వివరించారు. ఎన్డిఆర్ఎఫ్, అగ్నిమాపక, కర్మాగారాలు మరియు వైద్య విభాగాల సమన్వయంతో మెడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్లో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించబడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అడిషనల్ డిసిపిలు వెంకట్ రెడ్డి, హనుమంతరావు, డిఆర్ఓ చంద్రావతి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో 16 2బి హెచ్ కె కాలనీ లలోని 992 వాణిజ్య సముదాయములను వేలం పద్ధతిలో విక్రయించడానికి మార్చి నెలాఖరు వరకు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు...






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మన మహతి న్యూస్ మార్చ్ 17 ప్రతినిధి :-** 2బి హెచ్ కె కాలనీ లో వాణిజ్య సముదాయాలను వేలం పద్ధతిలో విక్రయం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో 16 2బి హెచ్ కె కాలనీ లలోని 992 వాణిజ్య సముదాయములను వేలం పద్ధతిలో విక్రయించడానికి మార్చి నెలాఖరు వరకు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్స్, కాప్రా, నాచారం, దుండిగల్ మరియు గాజులరామారం, అసిస్టెంట్ కమిషనర్ కీసర మరియు నిజాంపేట్, సబ్ రిజిస్టర్ ఆఫీసు అధికారులు అలియాబాద్ ఘటకేసర్, కీసర, కుత్బుల్లాపూర్ మరియు కాప్రా మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 2బి హెచ్ కె పర్యవేక్షణ అధికారులు, ప్రాజెక్టు డైరెక్టర్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారితో సమావేశమై 2బి హెచ్ కె కాలనీల సమీపంలో గల వాణిజ్య సముదాయాల స్క్వేర్ .ఫిట్ విక్రయ ధర మార్కెట్ రేటును గమనించి ఆ ధరను కనీస ధరగా నిర్ణయించి 3% నుండి 10% కు ముందస్తూ హామీ సొమ్ము (ఈ ఎమ్ డి ) జమ చేసేలా ప్రతి పాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించారు. ఇట్టి 2బి హెచ్ కె వాణిజ్య సముదాయములను విక్రయించగా వచ్చిన డబ్బును అదే కాలనీలోని పనుల కోసం మాత్రమే వినియోగించాలి అని నిబంధనలు ఉన్నాయని తెలియపరిచినారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ కన్వీనర్ గా, అడిషనల్ కలెక్టర్, పిడి హౌసింగ్ సభ్యులుగా ఉండే కమిటీ ద్వారా కనీస ధరను నిర్ణయించాలని సూచించారు.

## జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ పిసిసి ప్రెసిడెంట్ అయితే తెలంగాణ లో 100 సీట్లు గెలిపించుకుంటాం.

ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.





**సంగారెడ్డి, మన మహతి న్యూస్:** జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ టీపిసిసి ప్రెసిడెంట్ అయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో 100 సీట్లు గెలవడం పక్కా అని సోమవారం ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశాడు. అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ లీడర్, రెండు తెలుగు రాష్ట్ర ల్లో పాపులర్ లీడర్. పి జనార్దన్ రెడ్డి (ాజీ=) లాగా మాస్ ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి జగ్గారెడ్డి అని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చిట్ చాట్ లో పేర్కొన్నారు. జగ్గారెడ్డి పిసిసి అధ్యక్షుడు అయితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో 100 సీట్లు గెలవడం పక్కా అని ఆయన ఉద్ఘాటించారు. అధిష్టానం ఆ దిశగా ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జగ్గారెడ్డి లాంటి వ్యక్తి పిసిసి అధ్యక్షుడు గా ఉండాల్సిన అవసరం ఉందని, రాష్ట్రం లో కింది స్థాయి కార్యకర్త మొదలుకుని పై స్థాయి నాయకుల వరకు అందరిని కలుపుకుని పోయె వ్యక్తి జగ్గారెడ్డి మాత్రమేనని ఆయన అన్నారు. గతం లో సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు అయిన సందర్భం లో సైతం పిసిసి అధ్యక్షుడు గా జగ్గారెడ్డి పేరు తెరపైకి వచ్చింది. పిసిసి అధ్యక్ష పదవి తనకు కావాలని సైతం బహిరంగంగానే జగ్గారెడ్డి అధిష్టానాన్ని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేతలంతా ప్రత్యేకంగా పిసిసి అధ్యక్షుడి గా జగ్గారెడ్డి పేరు ప్రతిపాదిస్తున్న నేపథ్యం లో అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# మైలవరం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన - విద్య-ఐటీ-శాఖల మంత్రి లోకేష్

**- మధ్యాహ్న భోజనం నాణ్యత స్వయంగా పరిశీలన!**
**- తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు!**
**అధికారులను హెచ్చరించిన మంత్రి లోకేష్**



మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ మైలవరం న్యూస్,మార్చి.18
ఎన్టీఆర్ జిల్లా,మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఇటీవల మధ్యాహ్న భోజనం బాగాలేదంటూ వచ్చిన ఆరోపణలపై మంత్రి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.
విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం నాణ్యతపై విద్యార్థులను వివాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పారు. ఘటన జరిగిన రోజు, అంతకుముందు భోజనం ఎలా ఉందని విద్యార్థులను మంత్రి అడిగారు. భోజనం బాగాలేకపోతే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు.
ఆ తర్వాత భోజనం నాణ్యతపై లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు.
ఇంకోసారి తప్పు జరగకుండా చూసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.ఇటీవల మధ్యాహ్న భోజనం సరిగా లేదంటూ ఆహారాన్ని విద్యార్థులు డస్ట్ బిన్ లో పడేసిన ఘటనపై సిబ్బందిని ఆరా తీశారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలిస్తున్నారా అని వాకబు చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు.
తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు!
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న సమస్య ఉన్నా తెలుసుకోవాలి,పరిష్కరించాలి. తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని,నిర్లక్ష్యంగా ఎవరూ వ్యవహరించవద్దని మంత్రి హెచ్చరించారు. భోజనం నాణ్యతపై ప్రతివారం తల్లిదండ్రులకు ఫోన్ చేయాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యాబోధన తీరు, పాఠశాల పరిసరాలు,రికార్డులను పరిశీలించారు. ప్రతి పాఠశాల తనకు ముఖ్యమేనని,అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని,అంగన్ వాడీ కేంద్రం పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మైలవరం ఘటన నేపథ్యంలో విద్యార్థులకు అందే మధ్యాహ్న భోజనం పథకంపై ఇటీవల సమీక్షించిన మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలించాలని, ాగుందని నిర్ధారించాకే విద్యార్థులకు పెట్టాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఒక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. భోజనం గురించి విద్యార్థులు చెబితే తల్లిదండ్రులు వెంటనే లీప్ యాప్ ద్వారా ఫిర్యాదులు, సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేయాలని ఆదేశించిన విద్య ఐటీ శాఖ మంత్రి లోకేష్

# రేగళ్ల గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్



మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి
గిరిజన ఆశ్రమ పాఠశాల రేగళ్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాండ్ర మధుకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల మరియు హాస్టల్‌లో ఉన్న సివిల్ వర్క్ సమస్యలను ప్రధానోపాధ్యాయులు, బోధన సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ప్రాజెక్ట్ అధికారి ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని మధుకర్ తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన మార్కులు సాధించేందుకు పలు సూచనలు చేశారు

# ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో పట్టెడన్నం కార్యక్రమం -- పేదలకు అన్నదానం




మన మహతి న్యూస్ కొత్తగూడెం ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ కేంద్రంలో పట్టెడన్నం కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ రుద్రోజు మోహన్, చుంచ ు పల్లి మండలం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మారుతి రత్నాకర్ మాట్లాడుతూ.. పే బ్యాక్ టు సొసైటీ పిలిచే ఈ పట్టెడన్నం కార్యక్రమం ద్వారా పేదలకు ఒక పూట అన్నం అందించడం ఎంతో మంచి కార్యక్రమమన్నారు. సంఘం సభ్యులు తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా ఇతర ప్రత్యేక సందర్భాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, సంఘానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఈసి జిల్లా అధ్యక్షుడు బాలునాయక్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ‘ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం’ - ఇలాంటి యాడ్స్‌పై జాగ్రత్త అంటున్న సీపీ సజ్జనార్




హైదరాబాద్ : : ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల రీత్యా ఒంటరితనానికి అలవాటు పడే యువతను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా “ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్?ను వెంటనే ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు” అంటూ యూత్?ను ఆకర్షించే రీతిలో సోషల్ మీడియాలో వస్తోన్న ప్రకటనలపై ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. అయితే, దీని వెనుక ఉన్నది తీయని మాటలు కాదు, నిలువునా దోపిడీ చేసే సైబర్ కేటుగాళ్ల మాయాజాలం అంటూ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో ట్వీట్ చేశారు.వీడియో కాల్ చేశారో అంతే! : “యూత్? ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది. ఈ వీడియోల్లో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు ఏ మాత్రం నిజం కాదు. అవన్నీ ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్ సాయంతో సృష్టించిన వీడియోలే. మాయమాటలకు బుట్టలో పడి వారు సూచించిన యాప్‌లను డౌన్?లోడ్ చేసుకుంటే ముప్పు మీ అంతట మీరు కొనితెచ్చుకున్నట్లే. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి కంట్రోల్?లోకి వెళ్లిపోతుంది. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని పొరపాటున వీడియో కాల్ చేశారో ఇక అంతే. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ఫేస్?ను రికార్డ్ చేస్తారు. ఆ తర్వాత దాన్ని పూర్తిగా మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధువులకు, సన్నిహితులకు, మిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ చేస్తూ సెక్స్‌టార్షన్‌కు దిగుతారు. దీంతో పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత డబ్బులు ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు అకౌంట్లలోని డబ్బులు ఖాళీ అవ్వడం ఖాయం” అని సీపీ సజ్జనార్? రాసుకొచ్చారు.
మోసపూరిత యాడ్స్? కఠిన చర్యలు తీసుకుంటాం : సోషల్? మీడియా ప్లాట్?ఫామ్స్? అయిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర వాటిల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు అవ్వరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువును దెబ్బతీసే భారీ కుట్ర దాగి ఉందని తెలుసుకోవాలని సూచించారు. క్షణికావేశంలో గుర్తు తెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకొని మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. రాత్రి వేళల్లోనే ఈ తరహా ప్రకటనలు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి వాటి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఈ తరహా సైబర్ వలలో చిక్కుకుంటే, పరువు పోతుందేమోనని భయపడొద్దని సూచించారు. తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా ఫ్త్రవెబ్‌సైట్‌లోనైనా కంప్లైంట్? చేయండి, బీ అలర్ట్ అని సజ్జనార్ సూచించారు.సోషల్? మీడియాలో యాక్టివ్?గా ఉంటారు. ఏవైనా ఆన్?లైన్? మోసాలు, సైబర్? క్రైమ్? వంటివి వెలుగులోకి వస్తే ఇలా తెలియజేస్తూ హెచ్చరిస్తుంటారు. గతంలో టీజీఎస్?ఆర్టీసీ ఎండీగా పనిచేసిన ఆయన గత కొద్ది నెలల క్రితమే హైదరాబాద్? కమిషనర్?గా బాధ్యతలు చేపట్టారు. ఐబొమ్మ రవి అరెస్టు చేసి ఆ వెబ్?సైట్?ను మూసివేయించారు.

# బోట్ల కుమారి భౌతిక కాయానికి ఘనముగా అంత్య క్రియలు




మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ చాట్రాయి న్యూస్,మార్చి.18 ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన బొట్ల కుమారి ఈనెల 15.వ తేదీ ఉదయం సుమారు 11.గంటల ప్రాంతంలో గుండెపోటుతో అకస్మాత్తుగా మరణిం చారు. ఈ ఘటనతో గ్రామములో విషాద ఛాయలు అలుముకున్నాయి కుటుంబ సభ్యులు బంధువులు మరియు గ్రామస్తులు ఆమె మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఆమె ఆత్మకు శాంతి కలగాలని గ్రామ ప్రజలు ప్రార్థనతో 16.వ తేదీ మధ్యాహ్నం ఆమె భౌతిక కాయానికి ఘనముగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

# హైదరాబాదీ హలీమ్ క్రేజ్ - రుచికి అభిమానులు ఫ్రీజ్




హైదరాబాద్ : రంజాన్ అనగానే మనందరికీ ముందుగా గుర్తొచ్చేది హలీమ్. బిర్యాణి తదితర ఆహారాలు ఏడాదంతా దొరికినా హలీమ్? మాత్రం కేవలం రంజాన్ మాసంలోనే దొరుకుతుంది. అందుకే చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా ఇష్టంగా ఆరగిస్తారు. సాయంత్రం అయిందంటే చాలు నగరాల్లో హలీమ్ ఘుమఘుమలతో ముక్కుపుటాలు అదురుతాయి. కులమతాలకు అతీతంగా అందరూ ఆరగించే హలీమ్ తయారీపై ప్రత్యేక కథనం.భారీ సంఖ్యలో ఫ్యాన్స్?ను సంపాదించుకున్న హలీమ్? : రంజాన్ వచ్చిందంటే చాలు హలీమ్?కు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. తరతరాలుగా హైదరాబాద్‌కే ప్రత్యేకంగా ఉన్న హలీమ్ కొన్నేళ్లుగా దేశ, విదేశాల్లోనూ విపరీతమైన ఫ్యాన్స్‌ను సంపాదించుకుంది. రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న ముస్లింలు శరీరానికి అవసరమైన ప్రోటీన్, ఇతర పోషకాల కోసం దీన్ని తీసుకుంటారు. ప్రత్యేకమైన తయారీ విధానం, అద్భుతమైన రుచితో కూడిన హలీమ్‌ను ఆస్వాదించేందుకు చిన్నా, పెద్దా, యువత అంతా ఇష్టంగా ఆరగిస్తారు. పేరొందిన రెస్టారెంట్ల ముందు బారులు తీరి మరీ హలీంను తింటారు. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఇంటికి తెప్పించుకుని ఆరగించే వారి సంఖ్య సైతం ఎక్కువగానే ఉంటుంది. 320 రూపాయల నుంచి 7 వేల వరకు ధర పలుకుతున్న హలీమ్‌కు విదేశాల్లోనూ డిమాండ్ బాగా పెరిగింది.రోజుకు 15 నుంచి 25 వేల కిలోలు : ఏదైనా వంటకం గంట నుంచి రెండు గంటలలో తయారవుతుంది. కానీ, హలీం సంగతి మాత్రం డిఫరెంట్. ప్రత్యేకంగా రూపొందించిన బట్టీలో, విశాలమైన గిన్నెలలో కట్టెల పొయ్యిపై దాదాపు 10 గంటల పాటు ఉడికించి తయారు చేస్తారు. భారీ ఎత్తున తయారు చేసే హలీమ్?తో వేల మందికి ఉపాధి సైతం లభిస్తుందని హోటళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. రోజుకు 15 నుంచి 25 వేల కిలోల హలీమ్‌ను విక్రయిస్తామంటున్నారు. విదేశాల్లో ఉన్న వారికి సైతం రుచి చూపించేలా నెల రోజుల పాటు నిల్వ ఉంచేలానూ తయారు చేస్తున్నట్లు వివరిస్తున్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com